# నూతన లేఖాపరిచయం ::

రచన: కిశోర్

రామారావ్ జీ! నమస్తే

ఒక తన్న తన జీవిత నౌకలో ఒక్కగా నొక్క లేఖ చేయుటకు హృదయంతో పాటు వణకి పోతుంది. మఱొక్క తన్న నీటిప్రాయమై రేఖా రావళికి పరుగులు పెడుతూ నూతన నేస్తానికి వీడ్కోలిస్తుంది. మఱొక్కటి సిగ్గు చీకట్లను రేఖలుగా చేసి ఆహ్వాన దళాలు పూగమ్మతో కలిపి ఎదురు పంపుతుంది. ఇలా రకరకాలు వ్యక్తులున్నారీ ప్రపంచంలో. చాలవఱకు నీవూ ఎరుగుదువు.

సముద్రమే వుందనుకో! ఆ వాహినీ గర్భంలో ఇంచక్కటి ముత్యాలూ వున్నవి. గులక రాళ్ళూ వున్నవి. మఱికొన్ని నత్తగుల్లలూ వున్నవి. కొందరు వ్యక్తుల్ని ముత్యాలతోను - ఇంకా కొందరిని రాళ్ళతోను - మఱికొందరిని గుల్లలతోనూ పోల్చవచ్చును.

ఓరకం మనుష్యులు తోటి హృదయాన్ని సంతోషపెట్టడానికి యత్నిస్తారు. మఱొక్క సోదరుడు బాగుపడితే సంతోషపడి అభినందనాలు వప్పగిస్తాడు. ఇలాంటి వ్యక్తిని ముత్యం అనడంలో తప్పేముంది?

రెండవ రకం వ్యక్తులు రాళ్ళను పోల్చవచ్చు. ఒక హితునికి సహాయం చెయ్యడు, మరొకడు బాగుపడితే సంతోషించడు సరిగదా ఎవరేనా బాధలకు లోనైతే విచారించి సహాయ్యపడడు. ఒరులతో నిమిత్తం లేని వ్యక్తులను రాళ్ళంటే ఆశ్చర్యమేముంది?

ఇంకొక తెగ జీవాలున్నారు. ఓ మహానుభావుడు వున్నాడనుకో! వాళ్ళదగ్గర అసిస్టెంటు కూడా వుంటారు. వారి పేరు ప్రఖ్యాతుల్ని నిలిపే యోగ్యతలు వారిచేతిలో వుంటాయి. ఎవరేనా వారిని చూడాలని తలిస్తే పూజారుల్లే అడ్డుపడతారు. నిజంగా యజమాని బాగున్నప్పటికీ నిద్రపోతున్నారనో—జ్వరంగా వుందనో లేక డాక్టరుగారి ఆజ్ఞలనో చెప్పి నొప్పిస్తారు. తను బాగుపడడు సరిగదా! మఱొక్క వ్యక్తిని చూడ్డానికి వెళితే కృష్ణించుకుంటాడు. నిజానికి యజమాని ఎంత మంచివాడైతే మాత్రం ఏం లాభం! ప్రపంచంలో యిలాంటి నత్తగుల్లల మనుష్యులూ వున్నారు.

నిజం రాము! మొన్ననే ఆ మేనేజరు మహాప్రభువు నాలుగుసార్లు తిప్పించి విసుగుపుట్టించాడు. ఇలాంటి వాళ్ళుంటే - యజమాన్లు ఎలా పైకివస్తారు చెప్పు?

సరేలే వాళ్ళగొడవకేం! ఇలాంటివి నిత్య జీవితంలో ఎన్నో జఱుగుతూ వుంటై.

నా మట్టుకు నేను - హృదయం విప్పి నిష్కపటంగా మాట్లాడే మఱొక్క హృదయం కనిపిస్తే - దాన్ని, నా పూజ్యతగా భావిస్తాను. నీతో తిరిగినది బహు కొద్దికాలం. అంత చక్కటి అవకాశమున్నప్పుడు ఎంతోసేపు మాట్లాడాలనిపించేది. కానీ కారణాంతరాలు మనల్ని జతపర్చలేదు.

నీతో పరిచయం లేనప్పుడూ చెబుతూ వుండే వాడు. అవన్నీ అన్యమనస్కంగా విని వూరుకునే వాణ్ణి. మళ్ళీ కాసేపు ఆలోచనా సమయంలో నీ అధ్యాయం తిరిగి వచ్చేది. ఏవేవో అందని భావాలూ, అతీతమైన ఆశయాలు - మనస్సులో అస్తమానూ దొర్లుతునే వుండేవి. అంతులేని సాగర మధ్యలో - తెర తెగిన నావలాగు - ఊహలు. వాటి చిహ్నాలు అనన్నీ కెరటాలల్లే - తమ చిత్తంవచ్చిన చోటికి పొర్లుకుపోయేవి. అప్పుడప్పుడూ నీవూ, నీపలుకులూ స్ఫురణకు వచ్చేవి.

ఎవరమ్మా! అంతటి అమాయకపు వ్యక్తి! ఇలాంటి ప్రపంచంలో ఇంతటి వ్యక్తులు కూడా వున్నారా అనిపించేది. నిజంగా రామూ! నీతో చెప్పదగిన మాటలు కాకపోయినా— నాహృదయం అలా భావిస్తోంది!!

నీతో మాట్లాడి చాలా రోజులయింది. Postal వాళ్ళు కడుపులు కాలుతున్నాయనీ - తమ కిచ్చే లాంఛనాల్లో చైతన్య మేమాత్రమూ లేదనీ వాళ్ళ ఆశయాలు నెరవేర్చాలనీ - ఓపెద్ద సమ్మె చేశారు. నిజమేమంటే! ఓవైపు కరువువచ్చి కడుపులు కాల్చుతోంది. దయగల ప్రభుత్వం ఆ మాత్రం కనికరించకపోతే ఎలా చెప్పు ?

వీళ్ళ సమ్మెలు ఎలావున్నప్పటికీ—నన్ను ప్రేమించే హృదయాలను పలకరించ లేక పోతున్నానని ఎంతో విచారంగావుంది. నీవేకాదు. ఇంకా కొందరు సహృదయులు నాజాబు రాలేదని ఎంతగా చూస్తున్నారో! ఒక్కసారిగా మన మిత్రలోకంలో లేఖల ప్రవాహం ఎండుకుపోయింది. ఈ మన నడుమ ఆనకట్టగా నిల్చిన సమ్మె బాటను—ఏటంబాంబు పెట్టి పగలగొడదామనిపిస్తోంది. ప్రయత్నించి యీ వేళ అందరినీ పలుకరిస్తున్నాను. ఇవన్నీ వాట్ల గమ్యస్థానానికి చేరి వాళ్ళను సంతోష పెట్టగలవా ? లేక యజమానికి ముందు ఆసిస్టెంటు చేతిలోనే నలిగిపోతుందో ఎఱుగం. ఏమేనా గానీ లేఖ చేరిన తక్షణం జబాబురాయమ్మా !

నీ కిశోరే !

---

## చీకటిలో చూపు

చీకటిలో కారును నడిపే డ్రైవర్లకు రోడ్ల మీద కాంతి కనబడుతుంది. ఈ కాంతి ఎక్కడ నుంచి ఎలా వచ్చిందో డ్రైవరుకి తెలియదు కాని పట్టపగలు రోడ్డుమీద ఎంత వెలుతురు ఉంటుందో అంత వెలుతురు కూడా కలిపిస్తుంది. ఈ విధానాన్ని "స్నైపర్‌స్కోప్" ద్వారా కనిపెట్టారు. మంచులోంచి వస్తువులను చూడడానికి ఈ విధానాన్ని యుద్ధకాలంలో కనిపెట్టారు. దానితో చీకట్లో కూడా వస్తువులను చూడడానికి వీలౌతుందేమోనని పరిశోధించి వీలుందని కనిపెట్టారు.




దేహములోని శక్తి అధికముగా వ్యయమౌటవల్లనే నిస్సత్తువ యేర్పడుతుంది. అధికముగా వ్యయమయ్యే యీ జీవశక్తిని తిరుగా సమకూర్చుకొనుటకు సకాలములో శ్రద్ధవహింపకపోతే, మీ దేహము దారుణమైన బలహీనతకు యెరయౌతుంది. కనుక వెంటనే జీవామృతముద్వారాఅధికశక్తిని సమకూర్చుకోవలెను. జీవామృతములోని ప్రతియొక్క బిందువు పుష్టిదాయకమైనది; చైతన్యదాయకమైనది. అంతేగాక ఆరోగ్య బలములను ప్రసాదించును. ఏబది సంవత్సరములుగ ప్రసిద్ధిగన్న భారతీయ టానిక్కు జీవామృతము అని సర్వదా జ్ఞాపకముంచుకొనుడు.



ఇంతటి దారుణమైన నీరసాన్నికూడా నిర్మూలించగల ఉత్తమ రసాయనం.

జీవామృతము

(అన్ని మందుల షాపులలోను దొరకును)

ఆయుర్వేదాశ్రమము లిమిటెడ్,
79, గోపతి నారాయణచెట్టి రోడ్,
త్యాగరాయనగర్, మద్రాసు.